ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

నర్సాపూర్: పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో ఐకేపీ ఆధ్వర్యంలో, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే మదన్‌రెడ్డి పలువురు నాయకులతో కలిసి సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ జ్యోతి, జెడ్పీటీసీ బబియానాయక్, ఆత్మ కమిటీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ రాజుయాదవ్, బీఆర్‌ఎస్ నాయకులు శేఖర్, నయిమోద్దీన్, సత్యంగౌడ్, హబీబ్‌ఖాన్, భిక్షపతి, ఏఎంసీ కార్యదర్శి ఐశ్వర్యలక్ష్మి, ఏకేపీ ఏపీఎం గౌరీశంకర్ తదితరులున్నారు. అనంతరం వ్యవసాయ మార్కెట్ కమిటీలో పని చేస్తున్న హమాలీలకు దుస్తులు పంపిణీ చేశారు.

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండలంలో సోమక్కపేట్ పీఏసీఎస్ పరిధిలోని 10, ఐకేపీ ఆధ్వర్యంలో ఉన్న 5 ధాన్యం కొనుగోలు కేంద్రాలను నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ వినోదరెడ్డి, ఎంపీడీఓ శశిప్రభ, వైస్ ఎంపీపీ విశ్వంభర, మండల బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు అశోక్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు లక్ష్మణ్, పీఏసీఎస్ చైర్మన్ రాంచంద్రారెడ్డి, మండల రైతు సమన్వయ కర్త రాజిరెడ్డి, డైరెక్టర్లు శ్రీనివాస్‌రెడ్డి, సుభాష్, గంగాధర్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు గోపాల్‌రెడ్డి, పరశురాంరెడ్డి, ఈస్తారీ, మనోహర, ఏపీఎం ప్రేమలత, ఏపీఓ శ్యాంకుమార్, నాయకులు పాల్గొన్నారు.

నర్సాపూర్ రూరల్: ధాన్యం కొనుగోలు కేంద్రాలతో రాష్ట్ర ప్రభుత్వానికి నష్టం వచ్చిన భరిస్తుందని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్నారు. సోమవారం నర్సాపూర్ మండలంలోని కాగజ్ మద్దూర్, నత్నయ్యపల్లి, బ్రాహ్మణపల్లి, తుజాల్‌పూర్, తిరుమలాపూర్, కాజీపేట, రెడ్డిపల్లి , చిప్పల్‌తుర్తి, మహ్మదాబాద్, జక్కపల్లి, ఇబ్రహీంబాద్ గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, జెడ్పీటీసీ బాబ్యానాయక్, ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్, కోఆప్షన్ సభ్యుడు మన్సూర్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు జితేందర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ నయీం, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు పైడి శ్రీధర్‌గుప్తా, భిక్షపతి, నగేష్, రాంచందర్, ఆంజనేయులుగౌడ్, సర్పంచ్‌లు శ్రీరాములు, శివకుమార్, శ్యామల లక్ష్మణ్‌గౌడ్, వెంకటలక్ష్మి శ్రీనివాస్, యశోద సత్యనారాయణ, హేమలత, మదన్, శివకుమార్ తదితరులు


నర్సాపూర్ రూరల్: కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

రామాయంపేట(మెదక్): నార్సింగి మండలంలోని భీంరావుపల్లి గ్రామంలో సోమవారం జెడ్పీటీసీ కృష్ణారెడ్డి, సర్పంచ్ ఎల్లమ్మ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఉప సర్పంచ్ ఇస్తారి, వార్డు సభ్యులు భూషణం, నర్సింలు, రెడ్డిపల్లి సొసైటీ చైర్మన్ పరమేశ్, వైస్ చైర్మన్ ఆంజనేయులు, డైరెక్టర్లు గజ్జెల కుమార్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు కుమ్మరి బాబు, రఘురాములు, హరిదాసు, శ్రీశైలం , తదితరులు పాల్గొన్నారు.


రామాయంపేట(మెదక్): కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ కృష్ణారెడ్డి

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని భుజిరంపేటలో సోమక్కపేట పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ప్రారంభించారు. సర్పంచ్ వనజ, ఎంపీటీసీ సత్తయ్య, ఎంపీపీ వినోద, సొసైటీ చైర్మన్ రాంచెంద్రారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలను పట్టించుకోని దేవాదాయ శాఖ

పంచాయతీ పాలకవర్గం ఆరోపణ

శివ్వంపేట(నర్సాపూర్): ఉమ్మడి జిల్లాలో ప్రసిద్ధి చెందిన దొంతి వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాల నిర్వహణను దేవాదాయ శాఖ పట్టించుకోవడం లేదని పాలకవర్గం సభ్యులు ఆరోపించారు. సోమవారం ఆలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో సర్పంచ్ ఫణిశశాంక్‌శర్మ, ఉప సర్పంచ్ సత్యనారాయణ, వార్డు సభ్యులు, ఆలయ ప్రధాన అర్చకులు గోపాలశర్మ, ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. దొంతి వేణుగోపాల స్వామి ఆలయం రాష్ట్ర దేవాదాయ శాఖ పరిధిలో ఉన్నప్పటికీ ఆలయ అభివృద్ధికి ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. ఆలయ బ్రహోత్సవాలు ప్రారంభమైనా.. దేవాదాయశాఖ నుంచి ఎలాంటి ఏర్పాట్లు చేయలేదని వాపోయారు. దాతల సహకారంతో బ్రహోత్సవాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆలయానికి సంబంధించి భూముల విషయంలో మాత్రమే జోక్యం చేసుకుంటూ హిందువుల మనోభావాలను దెబ్బతీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బ్రహోత్సవాల విషయంపై పలుమార్లు ఆలయ ఇన్‌చార్జ్ ఈఓ శశిధర్‌కు చెప్పిన స్పందన లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు శ్రీనివాస్‌గుప్తా, భిక్షపతి, ముత్యాలు, నరేష్ తదితరులు ఉన్నారు.


మాట్లాడుతున్న పాలకవర్గం సభ్యులు

రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

కొల్చారం(నర్సాపూర్): రాష్ట్రంలో అకాల వర్షాలకు దెబ్బతిన్న వరి పంటకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి ప్రభాకర్ డిమాండ్ చేశారు. సోమవారం తహసీల్దార్ చంద్రశేఖర్‌రావుని కలిసిన ప్రభాకర్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అసలే ఈ ఏడు వరి పంటను చీడపీడలు ఆశించడం, పంట దిగుబడి పూర్తిగా తగ్గిపోయి రైతులకు పెట్టుబడి వచ్చే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే ఎకరాకు రూ.20వేల చొప్పున పరిహారం చెల్లించాలని కోరారు.


తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ప్రభాకర్

అమ్మవారికి బంగారు ముక్కుపుడక బహూకరణ

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని గోమారం గ్రామానికి చెందిన భక్తురాలు భవానీశంకర్ దంపతులు రూ.35 వేల విలువ చేసే బంగారు ముక్కుపుడకను సోమవారం ఆలయ అర్చకుడు సంతోష్‌శర్మకు అందజేశారు. ఆలయ అభివృద్ధికి దాతలు అందిస్తున్న సాయం విలువ కట్టలేనిదని బగలాముఖీ ఉపాసకుడు శాస్త్రుల వెంకటేశ్వరశర్మ అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, బీఆర్‌ఎస్ నాయకులు పైనం యాదగిరి, వెంకటేశ్, దేవేందర్‌గౌడ్ తదితరులు ఉన్నారు.


ముక్కుపుడక అందజేస్తున్న దృశ్యం

క్లుప్తంగా

ఆహ్వానం


ఎమ్మెల్యే మదన్‌రెడ్డికి ఆహ్వాన పత్రికను అందజేస్తున్న దృశ్యం

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని అప్పాజీపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించనున్న పెద్దమ్మ దేవాలయం శంకుస్థాపన ఈనెల 3న బుధవారం చేపట్టనున్నారు. ఈ కార్యక్రమానికి హాజరు కావాలని ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు సోమవారం ఎమ్మెల్యే మదన్ రెడ్డిని, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డిని కలిసి ఆహ్వాన పత్రాలను అందజేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు సోమవారం ప్రకటన తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో చలం యాదగిరి, గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు.

జీపీలకు ఇన్‌చార్జ్‌లు

శివ్వంపేట(నర్సాపూర్): గ్రామ పంచాయతీలకు సీనియర్ పంచాయతీ కార్యదర్శులకు కలెక్టర్ రాజర్షిషా ఆదేశాల మేరకు ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగిస్తున్నట్లు ఎంపీడీఓ నవీన్‌కుమార్ అన్నారు. సోమవారం వివిధ శాఖల సిబ్బందితో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీఓ తిరుపతిరెడ్డి, ఏపీఓ అనీల్‌కుమార్, ఐకేపీ ఎంపీఎం వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

ఆలయ పునర్నిర్మాణ పనులు ప్రారంభం


పనులను ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

నర్సాపూర్ రూరల్: మండలంలోని చిన్నచింతకుంటలో ఆంజనేయస్వామి ఆలయ పునర్నిర్మాణ పనులను సర్పంచ్ సురేశ్‌గౌడ్ సోమవారం ప్రారంభించారు.

వాలీబాల్ కిట్ల అందజేత


తిప్పన్నగుల్లలో వాలీబాల్ కిట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే తనయుడు

నిజాంపేట(మెదక్): మండలంలోని తిప్పనగుల్ల, కల్వకుంట గ్రామాల్లో సోమవారం మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి తనయుడు పునీత్‌రెడ్డి యూత్ సభ్యులకు వాలీబాల్ కిట్లను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ చంద్రవర్దిని, టీఆర్‌ఎస్వీ నాయకులు సతీష్, రంజిత్‌గౌడ్, నిజాంపేట, కల్వకుంట గ్రామాల సొసైటీ చైర్మన్లు బాపురెడ్డి, కొండల్‌రెడ్డి, ఉప సర్పంచ్ బాబు, మండల కోఆప్షన్ సభ్యులు గౌస్, నాయకులు రాజు, అబ్దుల్ అజీజ్, రెడ్డిశెట్టి రవీందర్, యాదగిరి, నాగరాజు, లక్ష్మి నర్సింలు, వెంకటస్వామి, రాములుగౌడ్, నగేష్, ప్రసాద్, మల్లేశం, యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మొలకలు వస్తున్న ధాన్యం


మల్లంపేటలో మొలకెత్తిన ధాన్యం

పాపన్నపేట(మెదక్): వరుస వానలకు ధాన్యం కుప్పలు మొలకలు వస్తున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలతో మిన్పూర్, మల్లంపేట, కుర్తివాడ, రమతీర్థం, ముద్దాపూర్, కొంపల్లి గ్రామాల్లో ఆరబోసిన ధాన్యం మొలకలు వస్తున్నాయి.

మేడే రోజు కార్మికులతో పనులు


శివశక్తి పరిశ్రమలో విధులు నిర్వర్తిస్తున్న కార్మికులు

శివ్వంపేట(నర్సాపూర్): మేడే దినోత్సవం సందర్భంగా కార్మికులకు సెలవు ఇవ్వాల్సిన పరిశ్రమలు కార్మికులతో పనులు చేయించిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. మండలంలోని బిజ్లిపూర్ గ్రామ పరిధిలో ఉన్న శివశక్తి కెమికల్ పరిశ్రమ మేడే పురస్కరించుకొని కార్మికులకు సెలవు ఇవ్వలేదు. వివిధ ప్రాంతాలకు చెందిన కార్మికులతో పనులు చేయించారు. దీంతో యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని పలు కార్మిక సంఘల నాయకులు రాజు, సిలివెరి వీరేష్ డిమాండ్ చేశారు.

ఈ విషయాన్ని అసిస్టెంట్ లేబర్ అధికారి సత్యేంద్ర ప్రసాద్ దృష్టికి తీసుకెళ్లగా మేడే సందర్భంగా పరిశ్రమలు కార్మికులకు సెలవు ఇవ్వాలన్నారు. శివశక్తి కెమికల్ పరిశ్రమపై రాత పూర్వకంగా సంగారెడ్డిలోని డిప్యూటీ కమిషనర్ కార్యాలయంలో ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామని చెప్పారు.

రైతులను ఆదుకునేందుకు చర్యలు


రామోజిపల్లిలో వరి పంటను పరిశీలిస్తున్న ఎంపీపీ


నిజాంపేట(మెదక్): పంటలను పరిశీలిస్తున్న మండల స్పెషల్ అధికారి సాయి బాబా

పెద్దశంకరంపేట(మెదక్): అకాల వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వానికి నివేదిస్తామని పేట ఎంపీపీ జంగం శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండలంలోని రామోజిపల్లి, జూకల్, ముసాపేట తదితర గ్రామాల్లో వర్షాలకు నష్టపోయిన పంటలను పరిశీలించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బాసాడ రాజు, ఏఓ రాజేశ్, నాయకులు మానిక్‌రెడ్డి, అశోక్, యాకుబ్, రాంచందర్, రమేశ్, ఏఈఓ మమత, భవాని తదితరులున్నారు.

నిజాంపేట(మెదక్): మండలంలోని చల్మెడ, నందిగామ, గ్రామాల్లో సోమవారం మండల ప్రత్యేకాధికారి (జిల్లా పంచాయతీ అధికారి) సాయిబాబా అకాల వర్షాలకు నష్టపోయిన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అకాల వర్షాలకు మండలంలోని పలు రైతుల వరి పంటలను, మామిడి తోటలను సందర్శించారు. నష్టపోయిన రైతుల పంట వివరాలను సేకరించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ గంగాప్రసాద్, మండల వ్యవసాయ అధికారి సతీష్, వ్యవసాయ విస్తరణ అధికారి కావేరి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సన్మానం


ఎంఎల్ఎన్ రెడ్డిని సన్మానిస్తున్న బాలకృష్ణ

మెదక్‌జోన్: పట్టణానికి రైల్వే లైన్ సాధించడంలో కృషి చేసిన రైల్వే లైన్ సాధన సమితి నేత ఎంఎల్ఎన్ రెడ్డిని టీపీసీసీ ప్రతినిధి మ్యాడం బాలకృష్ణ ఘనంగా సన్మానించారు. మెదక్ రైల్వే వస్తే తిరుపతి సైకిల్ యాత్ర చేస్తానని మొక్కుకున్న ఎంఎల్ ఎన్‌రెడ్డి సోమవారం సైకిల్‌పై బయలు దేరారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రముఖులు ఆయన్ను సన్మానించారు. కార్యక్రమంలో సుభాష్‌గౌడ్, బాలరాజు, శివ, తదితరులు ఉన్నారు.

అదనపు కలెక్టర్‌ను కలిసిన సర్పంచ్


వినతిపత్రం అందిస్తున్న సర్పంచ్

చేగుంట(తూప్రాన్): మండలంలోని చందాయిపేట సర్పంచ్ సర్గలత సోమవారం అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్‌ను కలిసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతన గ్రామ పంచాయతీ భవనం కోసం నిధులు మంజూరీ చేయాలని అదనపు కలెక్టర్‌ను కోరుతూ వినతిపత్రం అందించినట్లు సర్పంచ్ తెలిపారు. ఉపసర్పంచ్ సంతోష్, వార్డు మెంబర్లు ఉన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **వాలీబాల్ శిక్షణ శిబిరం ప్రారంభం**

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని టీ.మాందాపూర్ గ్రామంలో జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాలీబాల్ వేసవి శిక్షణ శిబిరాన్ని ఎస్ఐ సుభాష్‌గౌడ్ ప్రారంభించారు. సర్పంచ్ భిక్షపతిగౌడ్, ఎంపీటీసీ ప్రసాద్‌గౌడ్, వాలీబాల్ కోచ్ వరుణ్ కుమార్ ఉన్నారు.

◆ **నిత్యావసర సరుకుల పంపిణీ**

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని మహ్మద్‌నగర్ పంచాయతీ కన్నారం గ్రామానికి చెందిన కొండపురం నర్సింలు భార్య క్యాన్సర్ వ్యాధితో గత ఏడాది చనిపోయింది. ఇదిలా ఉండగా నర్సింలుకు పక్షవాతం రావడంతో పాటు షుగర్‌వ్యాధితో కాలుకు ఇన్‌ఫెక్షన్ వచ్చింది. దీంతో మంచానికి పరిమితం అయ్యాడు. ప్రస్తుతం నిస్సహాయ స్థితిలో ఉన్న అతనికి హ్యాపీ లైఫ్ ఫౌండేషన్ సభ్యులు స్పందించి రెండు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులు అందజేశారు. హ్యాపీ లైఫ్ ఫౌండేషన్ కోషాధికారి నరేష్, సభ్యులు కరుణాకర్, రాజశేఖర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

◆ **పరామర్శ**

చేగుంట(తూప్రాన్): ఉమ్మడి చేగుంట మండలంలోని పులిగుట్ట తండాలో ఇటీవల అగ్ని ప్రమాదంలో గుడిసెలు దగ్ధమయ్యాయి. దీంతో ఆ గిరిజన కుటుంబాలను దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు సోమవారం పరామర్శించి, తనవంతుగా ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమాలో సర్పంచ్ మోహన్‌రాథోడ్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

◆ **గుల్షన్‌క్లబ్ కార్యవర్గ ఏర్పాటు చేయడం లేదు**

మెదక్ కలెక్టరేట్: పట్టణంలోని గుల్షన్‌క్లబ్‌లో ఏడేళ్లుగా ఎలాంటి కార్యవర్గం చేపట్టడం లేదని, క్లబ్ శాశ్వత సభ్యులు మామిండ్ల ఆంజనేయులు, గూడూరి ఆంజనేయులుగౌడ్ సోమవారం కలెక్టర్‌కు ఫిర్యాదు అందజేశారు.

◆ **హోరాహోరీగా కుస్తీ పోటీలు**

రేగోడ్(మెదక్): మండల కేంద్రం రేగోడ్‌లో పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి ఉత్సవాల్లో భాగంగా సోమవారం బీఆర్‌ఎస్ నాయకుడు కృష్ణ కుస్తీ పోటీలను నిర్వహించారు. అనంతరం విజేతలకు వెండి కడియం, బహుమతులను కృష్ణ అందజేశాడు.

◆ **అదనపు భారం మోపొద్దు**

వెల్దుర్తి(తూప్రాన్): జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సమ్మెబాట పట్టడంతో వారి స్థానంలో ఆ శాఖలోని ఇతర సిబ్బందికి అదనపు బాధ్యతలు అప్పగించొద్దంటూ వెల్దుర్తి ఎంపీఓ విఘ్నేశ్వర్‌కు సోమవారం మండలంలోని వివిధ గ్రామాల్లో పనిచేస్తున్న సీనియర్ పంచాయతీ కార్యదర్శులు వినతిపత్రం అందజేశారు.

◆ **‘ కమీషన్ తీసుకున్న ఎమ్మెల్యేలను సస్పెండ్ చేయాలి’**

తూప్రాన్: దళితబంధులో కమీషన్ తీసుకున్న ఎమ్మెల్యేలను తమ పార్టీ నుంచి తక్షణమే సస్పెండ్ చేయాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని అంబేద్కర్, జగ్జీవన్ రామ్ విగ్రహాల వద్ద నిరసన చేపట్టారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ సీనియర్ నాయకులు మాసాయిపేట యాదగిరి మాదిగ, చెట్లపల్లి యాదగిరి మాదిగ, పరశురాములు మాదిగ, సత్యనారాయణ మాదిగ, యాదగిరి మాదిగ, కృష్ణ మాదిగ, నాగులు మాదిగ, బాబు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

◆ **ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి**

చిన్నశంకరంపేట(మెదక్): సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు ప్రజాసమస్యల పరిష్కారం కోసం కృషిచేస్తానని మల్కాజిగిరి ఎమ్మెల్యే కుమారుడు, ఎంఎస్ఎస్ఓ చైర్మన్ మైనంపల్లి రోహిత్ అన్నారు. సోమవారం మండలంలోని మిర్జాపల్లిలో మైనంపల్లి సోషల్ ఆర్గనైజేషన్ ద్వారా తల్లి లేదా తండ్రిని కోల్పోయిన చిన్నారులకు రూ.25 వేల చొప్పున 24 మందికి ఫిక్సిడ్ డిపాజిట్ బాండ్లను అందించారు.

◆ **సాఫ్ట్‌బాల్ శిక్షణ శిబిరం**

తూప్రాన్: జిల్లా యువజన, క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 1 నుంచి 30 వరకు జరిగే వేసవి క్రీడా శిక్షణ కార్యక్రమాన్ని బాల బాలికలు సద్వినియోగం చేసుకోవాలని కోచ్ శ్యాంసుందర్ తెలిపారు. పట్టణంలో జరిగే సాఫ్ట్‌బాల్ వేసవి శిక్షణ శిబిరంలో పాల్గొనే 8 నుంచి 16 ఏళ్ల గల క్రీడాకారులు కోచ్ శ్యామ్ సుందర్ 77024 45543 ఫోన్ నంబరును సంప్రదించాలన్నారు.

◆ **రాష్ట్ర నాయకులను కలిసిన అనురాధ**

చేగుంట(తూప్రాన్): మండలంలోని చందాయిపేట గ్రామంలో ఏఎన్ఎంగా విధులు నిర్వర్తిస్తున్న అనురాధ టీఎన్‌జీఓ రాష్ట్ర నాయకులను సోమవారం కలిసినట్లు తెలిపారు. టీఎన్‌జీఓ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలిగా ఎంపికైన అనురాధ సోమవారం హైదరాబాద్‌లో నూతన రాష్ట్ర అధ్యక్షుడు రాజేందర్, కార్యదర్శి జగదీశ్వర్‌లను కలిసి పుష్పగుచ్ఛం అందించినట్లు చెప్పారు. జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నరేందర్, రాజ్‌కుమార్, ఉన్నారు.

◆ **సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ**

నర్సాపూర్: నర్సాపూర్, కొల్చారం, కౌడిపల్లి తదితర మండలాలకు చెందిన పలువురు లబ్ధిదారులకు రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి సోమవారం సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేశారు.

◆ **ఘనంగా పెద్దమ్మతల్లి ఆలయ వార్షికోత్సవాలు**

తూప్రాన్: పట్టణంలోని 11వ వార్డు పడాల్‌పల్లిలో ముదిరాజులు పెద్దమ్మ ఆలయ 5వ వార్షికోత్సవాలను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి మున్సిపల్ చైర్మన్ రవీందర్‌గౌడ్, కౌన్సిలర్ అరుణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా గౌడసంఘం ఉపాధ్యక్షుడు, సత్తయ్యగౌడ్, యూత్ అధ్యక్షుడు రంజిత్ గౌడ్, ముదిరాజ్ సంఘం సభ్యులు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

◆ **సీపీఎం ఆధ్వర్యంలో కార్మికుల సెమినార్**

మెదక్‌జోన్: జిల్లా కేంద్రంలోని కేవల్ కిషన్ భవన్‌లో సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించిన మే డే సెమినార్‌లో సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లేశం, జిల్లా కార్యదర్శి సభ్యులు బసవరాజ్, నాయకులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఊపందుకున్న ధాన్యం కొనుగోలు


సంగాయిపేటలో మొదలైన ధాన్యం తూకం

కొల్చారం(నర్సాపూర్): మండల వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలు ప్రారంభమైనప్పటికీ అకాల వర్షాలతో తూకానికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్న తరుణంలో ధాన్యంతో కానీ తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. సోమవారం వాతావరణం అనుకూలించడంతో దానిని తూకం వేసే పనులను ముమ్మరం చేశారు. మంజీరా రైతు సేవా కేంద్రం ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారు. మరోవైపు దిగుబడి కూడా పూర్తిగా వచ్చే పరిస్థితి లేదని రైతులు వాపోతున్నారు.

వడగండ్ల వర్షం.. పంట నష్టం


నర్సాపూర్ రూరల్: బ్రాహ్మణపల్లిలో ..

నర్సాపూర్: నర్సాపూర్‌లో సోమవారం సాయంత్రం వడగళ్ల వర్షం కురిసింది. దీంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.


నర్సాపూర్‌లో పడిన వడగళ్లు

నర్సాపూర్ రూరల్: మండలంలోని బ్రాహ్మణపల్లి, అచ్చంపేట, లింగాపూర్, గొల్లపల్లితో పాటు ఆయా గ్రామాల్లో వడగళ్ల వాన కురిసింది.

నిజాంపేట(మెదక్): మండలంలోని పలు గ్రామాల్లో ఒక్కసారిగా వడగాళ్ళ వర్షం కురిసింది.

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని ధరిపల్లిలో వడగాండ్ల వర్షం కురిసింది.

ఘనంగా మేడే వేడుకలు

జిల్లా వ్యాప్తంగా సోమవారం మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లో వివిధ శాఖల్లో పని చేస్తున్న అసంఘటిత కార్మికులు, సీఐటీయూ నాయకులు కార్మిక జెండాను ఆవిష్కరించారు. కార్మికుల హక్కుల కోసం అసువులు బాసిన వారికి నివాళులర్పించారు.


కొల్చారం(నర్సాపూర్): సంగాయిపేటలో..


శివ్వంపేట(నర్సాపూర్): దొంతిలో..


రేగోడ్‌లో..


నర్సాపూర్‌లో ఏఐటీయూసి జెండా ఆవిష్కరిస్తున్న సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు


చేగుంటలో..


అల్లాదుర్గంలో..


పెద్దశంకరంపేటలో ..


తూప్రాన్‌లో..


వెల్దుర్తి(తూప్రాన్): వెల్దుర్తిలో


రామాయంపేటలో..